

ముగిసిన క్షేత్ర స్థాయి సర్వే

- నేటి నుంచి గ్రామ, వార్డు సభలు.. లబ్ధిదారుల గుర్తింపు
- 24వ తేదీ వరకు కొనసాగనున్న సభలు

వికారాబాద్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : రైతు భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు జిల్లాలో గ్రామ, వార్డు సభలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. 21 నుంచి 24వ తేదీ వరకు నాలుగు పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. జిల్లాలో 5.90 లక్షల ఎకరాల్లో వ్యవసాయ భూములు ఉండగా 7,500 ఎకరాలు సాగుకు యోగ్యంగా లేనట్లు గుర్తించారు. కాగా, ఈ జాబితాలపై గ్రామ, వార్డు సభల్లో చర్చించి రైతు భరోసా అర్హులకే అందేలా చర్యలు తీసుకోనున్నారు. కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని 23,542 దరఖాస్తులతో పాటు కొత్త సభ్యుల నమోదుకు వచ్చిన దరఖాస్తుల ఆధారంగా అర్హులైన వారిని గుర్తించారు. తొలి ప్రాధాన్యతలో ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన లబ్ధిదారులను గ్రామ, వార్డు సభల్లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ప్రాథమికంగా ఎంపిక చేసిన 22,137 మంది రైతు కూలీల జాబితాపై క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. ఎంపిక చేసిన లబ్ధిదారుల తుది జాబితాను అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ కార్యాలయాల నోటీసు బోర్డుల్లో ప్రదర్శించనున్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పష్టం చేశారు. పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహించనున్న గ్రామ, వార్డు సభల నిర్వహణపై సోమవారం ఆయన జిల్లా, మండల, గ్రామ ప్రత్యేకాధికారులు, సంబంధిత అధికారులతో వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఆయనతో పాటు అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్ ఉన్నారు. గ్రామ, వార్డు సభలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. సభల్లో ఫ్లెక్సీలు, టెంట్లు, వైద్య బృందాలు, ఇతర సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. పంచాయతీ కార్యాలయాల్లోని నోటీసు బోర్డుల్లో అర్హుల జాబితాలు ప్రచురించాలన్నారు. అర్హులైన లబ్ధిదారుల జాబితాను సభల్లో చదివి వినిపించాలని, అభ్యంతరాలు ఉంటే దరఖాస్తులు స్వీకరించాలని స్పష్టం చేశారు. సమావేశంలో డీఆర్‌డీవో శ్రీనివాస్, డీపీవో జయసుధ, డీసీఎస్‌వో మోహన్‌బాబు, హౌసింగ్ పీడీ కృష్ణ, డీఏవో మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు నిఘా నేత్రాల నీడలో జరగనున్నాయి. విద్యార్థులతో ప్రయోగ పరీక్షలు సక్రమంగా నిర్వహించకుండానే మమ అనిపించేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థులు ప్రయోగాలు చేయకపోయినా మార్కులు వేస్తున్నారనే ఫిర్యాదులు ఇంటర్ విద్యా మండలికి రావడంతో ఈసారి ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిర్వహించే విధంగా సన్నాహాలు చేస్తున్నారు. ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో మొత్తం 48 కేంద్రాలు ఏర్పాటు చేశారు. 15,358 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాసేందుకు దరఖాస్తు చేసుకోగా 6,775 మంది ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకానున్నారు.

నిఘా నీడలో ఇంటర్ ప్రాక్టికల్స్

ప్రతీ పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు

ఇంటర్ విద్యార్థుల వివరాలు

మొదటి సంవత్సరం	6,905
రెండో సంవత్సరం	8,453
మొత్తం	15,358
ప్రాక్టికల్స్‌కు హాజరు	6,775
సైన్స్ విద్యార్థులు	4,632
ఒకేషనల్	2,143

కమాండ్ కంట్రోల్‌తో అనుసంధానం
అక్కడి నుంచే అధికారుల పరిశీలన
జిల్లా వ్యాప్తంగా 48 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు పరీక్షలు

వికారాబాద్, జనవరి 20(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల్లో అవకతవకలకు చోటు లేకుండా కట్టుదిట్టంగా నిర్వహించేందుకు వీలుగా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. ప్రతీ పరీక్ష కేంద్రంలోనూ నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రైవేట్‌తో పాటు ప్రభుత్వ కళాశాలల్లోనూ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. పరీక్ష కేంద్రాల్లోని కెమెరాలను ఇంటర్ విద్యా మండలి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయనున్నారు. దీంతో ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణను ఉన్నతాధికారులు తాము ఉన్న చోటు నుంచి పరిశీలించనున్నారు. ఏ పరీక్ష కేంద్రంలో ప్రాక్టికల్ పరీక్షలు ఏ విధంగా కొనసాగుతున్నాయనేది వారు కమాండ్ కంట్రోల్ రూం నుంచి నేరుగా పరిశీలించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రాక్టికల్ పరీక్షల్లో మార్కులు ఇబ్బడిముబ్బడిగా వేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఇంటర్ విద్యా మండలి నిఘా నేత్రాల నీడలోనే పరీక్షలు

మిగతా 8వ పేజీలో...



పోటీలను ప్రారంభిస్తున్న ఎస్పీ నారాయణరెడ్డి

క్రీడలు మానసిక ఆరోగ్యం పెంచుతాయి

వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి

వికారాబాద్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఆరోగ్యం పెంచుతాయని ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల పోలీస్ క్రీడాకారుల మధ్య చార్మినార్ జోన్ ఇంటర్ జోన్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విజేతలైన పోలీసు క్రీడాకారులు జనవరి 28 నుంచి కరీంనగర్‌లో జరుగనున్న 3వ తెలంగాణ పోలీస్ గ్రేమ్, పోలీస్ మిట్స్ జోన్ పోటీల్లో పాల్గొంటారన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కావన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ వీరేశ్, ఇతర ఇన్‌స్పెక్టర్లు , సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు, సంగారెడ్డి జిల్లా క్రీడాకారులు సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ నాణ్యంగా ఉండాలి

అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : నాణ్యమైన సీఎంఆర్(కస్టమ్ మిల్లింగ్ రైస్)ను అందజేయాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ రైస్ మిల్లర్లకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పౌర సరఫరాల కార్యాలయంలో సోమవారం ధాన్యం డెలివరీపై మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాల మేరకు బియ్యాన్ని అందజేయాలన్నారు. జనవరి 25లోపు 2,221 టన్నుల సన్న బియ్యంతో పాటుగా 2023-24 సంవత్సరం రబీకి సంబంధించిన 5,499.279 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అందజేయాలని మిల్లర్లకు సూచించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మోహన్‌బాబు, జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, ఏసీఎస్‌వో ఆర్తినాయక్, మిల్లర్ల అసోసియేసన్ అధ్యక్షులు బాలేశ్వర్ గుప్తా, కార్యదర్శి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

సాగుకు యోగ్యం కానివి 14,430 ఎకరాలు

మేడ్చల్ జిల్లాలో ప్రాథమికంగా గుర్తించిన అధికారులు

- ముగిసిన అధికారుల క్షేత్రస్థాయి సర్వే
- రేషన్‌కార్డులకు 1,21,696 దరఖాస్తులు
- నేటి నుంచి గ్రామసభల్లో జాబితా ప్రదర్శన

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 20(ఆంధ్రజ్యోతి): సాగు చేస్తున్న భూములకే పెట్టుబడి సాయం అందించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన సర్వే నేటితో ముగిసింది. ఈ నెల 16 నుంచి 20వ తేదీ సోమవారం వరకు క్షేత్రస్థాయి పరిశీలన జరిగింది. ఈ సర్వేలో జిల్లా వ్యాప్తంగా 14,430 ఎకరాలు సాగుకు యోగ్యం కాని భూములుగా అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. అధికారుల క్షేత్ర స్థాయి పరిశీలనలో గుట్టలు, రాళ్లు, రప్పలు, లేఅవుట్లు, వెంచర్లకు పదేళ్లుగా రైతుబంధు పంపిణీ జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఐదు రోజుల సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి.

ప్రజల సమక్షంలోనే వెల్లడి

జిల్లాలో మొత్తం 79,290 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి. ఇందులో అధికారులు 14,430 ఎకరాల భూములు సాగుకు యోగ్యంగా లేవని సర్వేలో తేల్చారు. ఈ వివరాలను నేటి నుంచి నిర్వహించే గ్రామ సభల్లో ప్రదర్శించనున్నారు. మేడ్చల్, కీసర, శామీర్‌పేట, ఘట్‌కేసర్,

మిగతా 8వ పేజీలో...



సాగుకు యోగ్యంకాని భూములను పరిశీలిస్తున్న అధికారులు

అభ్యంతరాలుంటే స్వీకరిస్తాం



రైతుభరోసా, రేషన్‌కార్డుల లబ్ధిదారుల వివరాలను నేటి నుంచి నిర్వహించే గ్రామ సభల ద్వారా వెల్లడిస్తాం. అధికారులు గుర్తించిన వివరాలతో ప్రజల సమక్షంలోనే జాబితాను చదివి వినిపిస్తారు. అభ్యంతరాలుంటే స్వీకరించి వాటిని కూడా పరిశీలిస్తాం.

-విజయేందర్‌రెడ్డి, అదనపు కలెక్టర్

అభివృద్ధి పథంలో వికారాబాద్ బల్దియా

టీయూఎఫ్ఐడీసీ కింద రూ.60 కోట్లు మంజూరు
మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారమేశ్
11అంశాలతో కూడిన అజెండా ఏకగ్రీవం

7

'కొడంగల్' అభివృద్ధికి సహకరించాలి

మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి
ముగిసిన చివరి పాలక మండలి సమావేశం

7

పదిలో వందశాతం ఫలితాలు సాధించాలి

- జిల్లా విద్యాధికారి రేణుకాదేవి

పెద్దేముల్, జనవరి 20(ఆంధ్రజ్యోతి) : పదో తరగతిలో వందశాతం ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారి రేణుకాదేవి సూచించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలురపాఠశాలలో సోమవారం జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో ఆమె పాల్గొని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఎఫ్ఎల్ఎం ఇంప్రూవ్ చేయాలని కోరారు. విద్యార్థులలో సామర్థ్యాలను పెంచాలని సూచించారు. విద్యార్థులు ఇంగ్లీష్‌లో పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో నర్సింగ్‌రావు, పెద్దేముల్ కాంప్లెక్స్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెనకబడిన విద్యార్థులపై శ్రద్ధచూపాలి

ధారూరు: చదువులో వెనుకబడిన విద్యార్థులకు టీఎల్ఎం ఆధారిత బోధన చేస్తూ వారిపై శ్రద్ధ చూపాలని జిల్లా విద్యాధికారి రేణుకా దేవి తెలిపారు. ధారూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయుల పాఠశాల కాంప్లెక్సు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఆమె ఉపాధ్యాయులతో మాట్లాడారు. సమావేశంలో ఏఎంవో రామ్ మస్తా, ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి, కాంప్లెక్సు సెక్రటరీ ఇందిర, ఆర్‌పీలు నరసింహారాజు, బాల్ రాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో

నిధులన్నీ కొడంగల్‌కేనా?

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆనంద్

వికారాబాద్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): నిధులన్నీ కొడంగల్‌కేనా? స్పీకర్ ప్రసాద్‌కుమార్ వికారాబాద్ అభివృద్ధికి రూ.4 వేల కోట్లు తెస్తానని చెప్పారని అవి ఎక్కడని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ ప్రశ్నించారు. సోమవారం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. జిల్లా నుంచి ముఖ్యమంత్రి, స్పీకర్ ఉన్నా కూడా అభివృద్ధి కనిపించడం లేదన్నారు. న్యూట్రీషన్ కిట్, కేసీఆర్ కిట్ పంపిణీపై సీఎం దృష్టిపెట్టి రోగులకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు అనంత్‌రెడ్డి, గోపాల్, రామస్వామి, గంగారం వెంకట్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గయాజ్, అఫ్జల్ పాషా, గిరీష్ కోఠారి, జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.



ఆసుపత్రిని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్

గణతంత్ర దినోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 20(ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గణతంత్ర వేడుకల ఏర్పాట్లపై సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియతో కలిసి జిల్లా అధికారులు, పోలీసు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీస్ గౌరవ వందన స్వీకరణ, బందోబస్తు ఏర్పాట్లను నిర్వహించాలని, స్టేజ్, సీటింగ్, తాగునీరు, పారిశుధ్య నిర్వహణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఉత్తమ సేవలందించే ఉద్యోగులను గుర్తించి ఉత్తమ సేవా ప్రశంసా పత్రాల కోసం ప్రతిపాదనలు పంపాలని కోరారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేసేలా స్టాల్స్ ఏర్పాట్లకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏసీపీ రాములు, ఏఓ రాంమోహన్, జిల్లా సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అలాగే, ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 60 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న విజయేందర్‌రెడ్డి

ప్రణాళికాబద్ధంగా పరిగి అభివృద్ధి

- అవసరమైన నిధుల మంజూరుకు చర్యలు
- మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): పరిగి పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూరుస్తామని ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి భరోసానిచ్చారు. పరిగి మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం చైర్మన్ అశోక్ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిగి పట్టణంలో రూ.20 కోట్లతో సీసీ రోడ్లు, రూ.5 కోట్లతో మున్సిపల్ కార్యాలయ భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. రూ.15.50 కోట్లతో పట్టణంలో శాశ్వతంగా మంచినీటి సమస్య తీర్చడానికి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. పరిగి చుట్టూ ఔటర్‌రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని తెలిపారు. జిల్లా కేంద్రానికే అనువైన కేంద్రం పరిగి అని అన్నారు. ఆ దిశగా అన్ని వసతుల కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పరిసర పట్టణాలకు పరిగి కేంద్రంగా ఉందన్నారు. అందుకే పరిగి- షాద్‌నగర్, పరిగి - వికారాబాద్ వరకు నాలుగులైన్‌ల రోడ్డు నిర్మాణాలకు రూ.240 కోట్లు మంజూరు చేశామన్నారు. గడిసింగాపూర్-రంగారెడ్డిపల్లి వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి రూ.100 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. పరిగి మీదుగా రైల్వేలైన్ నిర్మాణానికి నిధులు మంజూరై సర్వే కొనసాగుతుందన్నారు. తుంకులగడ్డలో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను నిర్మించనున్నట్లు తెలిపారు. పరిగిని పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైఎస్‌చైర్మన్ ప్రసన్నలక్ష్మి, కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రామ్మోహన్‌రెడ్డి



డప్పు ప్రచార యాత్రలో ఆనంద్ మాదిగ

'లక్ష డప్పుల' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

వికారాబాద్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): దేశంలో దళితులకు సామాజిక న్యాయం దక్కాలంటే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపర్చిన రిజర్వేషన్లు అమలు కావాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ పేర్కొన్నారు. సోమవారం లక్ష డబ్బుల ప్రచార రథయాత్ర వికారాబాద్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రామచంద్ర, స్వామి, రామచంద్ర, స్వామిదాస్, సుభాష్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

SANKRANTI BLOCKBUSTER

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి
కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

- ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
- ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
- సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
- ఫోరం మాల్ - కూకట్‌పల్లి
- ఆర్.కె. - బంజారాహిల్స్
- ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- గలేరియా - పంజాగుట్ట
- ఐకాన్ - హైటెక్‌సిటీ
- పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
- పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
- ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
- ఆట్రియమ్ - గచ్చిబౌలి
- ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
- జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
- ఎం.పి మాల్ - కాచిగూడ
- జిఎస్ఎమ్ - మదీనగూడ
- నెక్లెస్ సత్య - కవాడిగూడ
- అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
- సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
- మంత్రామాల్- అత్తాపూర్
- సుధా - శాలిబండ
- డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
- టి.ఎన్.ఆర్ - కొంపల్లి
- ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
- ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
- సినీ ప్లానెట్ - కొంపల్లి
- ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
- ఏషియన్ రాధిక - కాప్రా
- ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
- ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
- మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- మిరాజ్ సినిమాస్ - బాలానగర్
- మిరాజ్ సినిమాస్ - చందానగర్
- సినీటౌన్ - మియాపూర్
- రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
- జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
- మూవీటైమ్ - అమీర్‌పేట
- ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
- స్కైమాల్ - సనత్‌నగర్
- టివోలి - సికింద్రాబాద్
- విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- షా షహెన్‌షా - చింతల్
- లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
- మూవీమ్యాక్స్ - మౌలాలి
- జె.పి.సినిమాస్ - చందానగర్
- అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

BLOCKBUSTER HUNTING

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

- ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
- ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
- సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
- ఫోరం మాల్ - కూకట్‌పల్లి
- ఆర్.కె. - బంజారాహిల్స్
- ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- గలేరియా - పంజాగుట్ట
- ఐకాన్ - హైటెక్‌సిటీ
- పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
- పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
- ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
- ఆట్రియమ్ - గచ్చిబౌలి
- ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
- జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
- ఎం.పి మాల్ - కాచిగూడ
- జిఎస్ఎమ్ - మదీనగూడ
- నెక్లెస్ సత్య - కవాడిగూడ
- అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
- సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
- మంత్రామాల్- అత్తాపూర్
- సుధా - శాలిబండ
- డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
- టి.ఎన్.ఆర్ - కొంపల్లి
- ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
- ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
- సినీ ప్లానెట్ - కొంపల్లి
- ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
- ఏషియన్ రాధిక - కాప్రా
- ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
- ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
- మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- మిరాజ్ సినిమాస్ - బాలానగర్
- మిరాజ్ సినిమాస్ - చందానగర్
- సినీటౌన్ - మియాపూర్
- రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
- జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
- మూవీటైమ్ - అమీర్‌పేట
- ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
- స్కైమాల్ - సనత్‌నగర్
- టివోలి - సికింద్రాబాద్
- విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- షా షహెన్‌షా - చింతల్
- లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
- మూవీమ్యాక్స్ - మౌలాలి
- జె.పి.సినిమాస్ - చందానగర్
- అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

BLOCKBUSTER PONGALUU

నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC యాదగిరి 70ఎంఎం - సంతోష్‌నగర్
Dolby atmos 4k laser projection with Luxary Seats

మల్లిఖార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

- ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
- ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
- సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
- ఫోరం మాల్ - కూకట్‌పల్లి
- ఆర్.కె. - బంజారాహిల్స్
- ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- గలేరియా - పంజాగుట్ట
- ఐకాన్ - హైటెక్‌సిటీ
- పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
- పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
- ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
- ఆట్రియమ్ - గచ్చిబౌలి
- ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
- జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
- ఎం.పి మాల్ - కాచిగూడ
- జిఎస్ఎమ్ - మదీనగూడ
- నెక్లెస్ సత్య - కవాడిగూడ
- అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
- సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
- మంత్రామాల్- అత్తాపూర్
- సుధా - శాలిబండ
- డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
- టి.ఎన్.ఆర్ - కొంపల్లి
- ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
- ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
- సినీ ప్లానెట్ - కొంపల్లి
- ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
- ఏషియన్ రాధిక - కాప్రా
- ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
- ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
- మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- మిరాజ్ సినిమాస్ - బాలానగర్
- మిరాజ్ సినిమాస్ - చందానగర్
- సినీటౌన్ - మియాపూర్
- రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
- జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
- మూవీటైమ్ - అమీర్‌పేట
- ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
- స్కైమాల్ - సనత్‌నగర్
- టివోలి - సికింద్రాబాద్
- విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- షా షహెన్‌షా - చింతల్
- లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
- మూవీమ్యాక్స్ - మౌలాలి
- జె.పి.సినిమాస్ - చందానగర్
- అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

గట్టు మైసమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

ఘట్‌కేసర్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ గట్టుమైసమ్మ జాతర హుండీలను సోమవారం దేవాలయంలోని కార్యాలయంలో లెక్కించారు. జాతర సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన హుండీల ద్వారా రూ.2లక్షలా 23వేలా 298 ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. వివిధ రకాల టికెట్ల ద్వారా వచ్చిన ఆదాయంతోపాటు, విరాళాలు లెక్కించాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో భాగ్యలక్ష్మి, చైర్‌పర్సన్ పావని, కౌన్సిలర్లు ఆంజనేయులు, నర్సింగరావు, మల్లేష్, వెంకట్‌రెడ్డి, నాయకులు రాధాకృష్ణ, బొక్క ప్రభాకర్‌రెడ్డి, బొక్క జంగారెడ్డి, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



- సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
- ఫోరం మాల్ - కూకట్‌పల్లి
- ఆర్.కె. - బంజారాహిల్స్
- ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- గలేరియా - పంజాగుట్ట
- ఐకాన్ - హైటెక్‌సిటీ
- పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
- పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
- ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
- ఆట్రియమ్ - గచ్చిబౌలి
- ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
- జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
- ఎం.పి మాల్ - కాచిగూడ
- జిఎస్ఎమ్ - మదీనగూడ
- నెక్లెస్ సత్య - కవాడిగూడ
- అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
- సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
- మంత్రామాల్- అత్తాపూర్
- సుధా - శాలిబండ
- డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
- మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- మిరాజ్ సినిమాస్ - బాలానగర్
- మిరాజ్ సినిమాస్ - చందానగర్
- సినీటౌన్ - మియాపూర్
- రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
- సినీమార్ట్ - ఆర్.సి.పురం
- సినీ ప్లానెట్ - కొంపల్లి
- ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
- ఏషియన్ రాధిక - కాప్రా
- ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
- ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
- జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
- మూవీటైమ్ - అమీర్‌పేట
- ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
- స్కైమాల్ - సనత్‌నగర్
- టివోలి - సికింద్రాబాద్
- విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- మూవీమ్యాక్స్ - మౌలాలి
- జె.పి.సినిమాస్ - చందానగర్
- అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్


- ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
- సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
- ఫోరం మాల్ - కూకట్‌పల్లి
- ఆర్.కె. - బంజారాహిల్స్
- ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- గలేరియా - పంజాగుట్ట
- ఐకాన్ - హైటెక్‌సిటీ
- పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
- పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
- ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
- ఆట్రియమ్ - గచ్చిబౌలి
- ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
- జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
- ఎం.పి మాల్ - కాచిగూడ
- జిఎస్ఎమ్ - మదీనగూడ
- నెక్లెస్ సత్య - కవాడిగూడ
- అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
- సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
- మంత్రామాల్- అత్తాపూర్
- సుధా - శాలిబండ
- డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
- సినీమార్ట్ - ఆర్.సి.పురం
- సినీ ప్లానెట్ - కొంపల్లి
- ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
- ఏషియన్ రాధిక - కాప్రా
- ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
- ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
- మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- మిరాజ్ సినిమాస్ - బాలానగర్
- మిరాజ్ సినిమాస్ - చందానగర్
- సినీటౌన్ - మియాపూర్
- రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
- జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
- మూవీటైమ్ - అమీర్‌పేట
- ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
- స్కైమాల్ - సనత్‌నగర్
- టివోలి - సికింద్రాబాద్
- విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- మూవీమ్యాక్స్ - మౌలాలి
- జె.పి.సినిమాస్ - చందానగర్
- అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

- ఎస్2 - వరంగల్
- శ్రీదేవి - హన్మకొండ
- శ్రీనివాస - కరీంనగర్
- గీతా - నిజామాబాద్
- వెణుమాల్- నిజామాబాద్
- GHR కాంప్లెక్స్- కోదాడ
- సినిమాస్ - ఆర్మూర్
- తిరుమల - మహబూబ్‌నగర్
- CN గెలాక్సీ- ఖమ్మం
- శ్రీనివాస - నర్సాపూర్
- భవాని 70 - కొత్తకోట
- థార్ 70 - పాల్వంచ

మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI VIJAYA FILMS

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్

- ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
- సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
- ఫోరం మాల్ - కూకట్‌పల్లి
- ఆర్.కె. - బంజారాహిల్స్
- ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- గలేరియా - పంజాగుట్ట
- ఐకాన్ - హైటెక్‌సిటీ
- పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
- పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
- ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
- ఆట్రియమ్ - గచ్చిబౌలి
- ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
- జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
- ఎం.పి మాల్ - కాచిగూడ
- జిఎస్ఎమ్ - మదీనగూడ
- నెక్లెస్ సత్య - కవాడిగూడ
- అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
- సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
- మంత్రామాల్- అత్తాపూర్
- సుధా - శాలిబండ
- డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
- మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- మిరాజ్ సినిమాస్ - బాలానగర్
- మిరాజ్ సినిమాస్ - చందానగర్
- సినీటౌన్ - మియాపూర్
- రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
- సినీమార్ట్ - ఆర్.సి.పురం
- సినీ ప్లానెట్ - కొంపల్లి
- ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
- ఏషియన్ రాధిక - కాప్రా
- ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
- ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
- జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
- మూవీటైమ్ - అమీర్‌పేట
- ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
- స్కైమాల్ - సనత్‌నగర్
- టివోలి - సికింద్రాబాద్
- విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- మూవీమ్యాక్స్ - మౌలాలి
- జె.పి.సినిమాస్ - చందానగర్
- అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

అర్హులందరికీ రేషన్ కార్డులు


సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో వాసుచంద్ర

కులకచర్ల, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని వికారాబాద్ ఆర్డీవో వాసుచంద్ర తెలిపారు. మండలంలోని ముజాహిద్‌పూర్‌లో జరుగుతున్న రేషన్‌కార్డుల సర్వేను సోమవారం ఆయన పరిశీలించారు. నేటి(మంగళవారం) నుంచి ఈనెల 24 వరకు నిర్వహించే గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తామని తెలిపారు. గ్రామ సభల్లో రేషన్ కార్డులో మార్పుల, చేర్పుల కోసం అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ బీఎస్ అంజనేయులు, తహసీల్దార్ మురళీధర్, పంచాయతీ కార్యదర్శి సతీశ్, స్థానికులు చంద్రభూపాల్, షర్ఫోద్దీన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమాజ మార్గదర్శకులు

కడ్తాల్ , జనవరి 20 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, ఎంఈవో సత్యానారాయణ అన్నారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించి వారి భవిష్యత్తుకు ఉపాధ్యాయులు బాటలు వేయాలని కోరారు. టీఎస్‌యూటీఎఫ్ కడ్తాల మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం కడ్తాల బాలుర ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడు జంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల్ నాయక్ హాజరయ్యారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు మల్లయ్య, శంకర్‌నాయక్, విజయ్‌కుమార్, సత్యనారాయణ, భీముడు, కౌసల్య, భాగ్యలక్ష్మి, పాండు, రాజు, రవి, కృష్ణ, శోభారాణి, బుచ్చమ్మ పాల్గొన్నారు.

ఎస్‌జీటీలకు ఓటు హక్కు కల్పించాలి


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

చేవెళ్ల జనవరి 20 (ఆంధ్రజ్యోతి): ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం గౌరవ అధ్యక్షుడు గణపురం సురధీర్ తెలిపారు. సోమవారం చేవెళ్ల మండలంలోని అయా ప్రభుత్వ పాఠశాలల్లో యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీపీయూఎస్ సంఘం నిరంతరం పని చేస్తుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పురందాస్, ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, డివిజన్ అధ్యక్షుడు మోర లక్ష్మణ్, రాజశేఖర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్‌గౌడ్. రమణారెడ్డి, నాయకులు శంకర్, శ్రీకాంత్, అమ్మణరావు తదితరులు ఉన్నారు.

తోలుకట్టలో కబ్జాలపై స్పందించండి

కలెక్టర్‌ను కోరిన కాంగ్రెస్ నేత శివశంకర్ గౌడ్

మొయినాబాద్ రూరల్, జనవరి20(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తోలుకట్ట గ్రామంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవు తున్నాయని, ఈ విషయం లో నియోజకవర్గస్థాయి రెవెన్యూ సిబ్బందికి పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శివశంకర్ గౌడ్ కోరారు. ఈ మేరకు సోమవారం గ్రామస్తులతో కలెక్టరేట్‌లో కలెక్టర్ నారాయణ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ తోలుకట్ట గ్రామంలోని సర్వే నంబర్ 108, 107, 85, 139, 138, 137, 143 నంబర్‌లోని 126 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని, దీనిపై కన్నేసిన నగరానికి చెందిన కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై ఫిర్యాదు చేసినందుకు సదరు కబ్జాకోరులు బెదిరిస్తున్నారని, కోర్టు నుంచి నోటీసులు కూడా పంపించి కేసులు నమోదు చేయించారని వాపోయారు. తమ లక్ష్యం గ్రామంలోని ప్రభుత్వ భూములను కాపాడడమేనన్నారు. కబ్జాదారులకు స్థానిక ప్రజాప్రతినిధులు సహకరిస్తున్నారని ఆరోపించారు. గ్రామస్తులు రవీందర్‌రెడి, సురేందర్ రెడ్డి, చాకలి యాదయ్య, చాకలి విక్రం, కనక మామిడి నవీన్, భానురి రాజు, కావాలి మహేందర్ ఉన్నారు.

గవర్నర్‌ను కలిసిన పరిగి బీజేపీ నాయకులు


గవర్నర్ విష్ణుదేవ్‌వర్మతో బీజేపీ నాయకులు

పరిగి, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ గవర్నర్ విష్ణుదేవ్‌వర్మను సోమవారం రాజ్‌భవన్‌లో బీజేపీ పరిగి పట్టణ ప్రధానకార్యదర్శి వార్ల ఆంజనేయులు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రాష్ట్ర రాజధానికి దగ్గరలో ఉన్న పరిగి అభివృద్ధికి నోచుకోవడంలేదని, ప్రభుత్వంతో నిధులు విడుదల చేయిచాలని విజ్ఞప్తి చేశారు. గవర్నర్‌ను కలిసివారిలో పీఎస్‌పీఎస్ అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్‌లు ఉన్నారు.

కొడంగల్ అభివృద్ధికి సహకరించాలి


మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి

కొడంగల్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): కొడంగల్ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతీ ఒక్కరు సహకరించాలని మున్సిపల్ ఛైర్మన్ ఆర్. జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం పాలకమండలి సమావేశం నిర్వహించారు. మున్సిపల్ పాలక మండలి ఏర్పడి ఐదేళ్లు గడుస్తున్న నేపథ్యంలో చివరి సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. పదవీ కాలం ఈనెల 26వ తేదీ వరకు ఉందని తెలిపారు. కొడంగల్ మున్సిపల్ అభివృద్ధికి ప్రభుత్వం రూ.437కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. అందులో అంబేడ్కర్ చౌరస్తా విస్తరణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు తదితర అభివృద్ధి పనులకు రూ.337 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. అదేవిధంగా పాత కొడంగల్ ట్యాంకు బండ్ నిర్మాణానికి రూ.45కోట్లు, మినీ స్టేడియం నిర్మాణానికి రూ.3కోట్లు, ఇతర అభివృద్ధి పనులకు రూ.52కోట్ల మంజూరుకు అనుమతి వచ్చిందని తెలిపారు. ఉద్యోగుల సహకారంతోనే మున్సిపల్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ ఉషారాణి, కమిషనర్ బలరాంనాయక్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికపై వేధింపులు.. పోక్సో కేసు నమోదు

చౌదరిగూడ, జనవరి 20(ఆంధ్రజ్యోతి): ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్ ఇవ్వాలంటే తన కోరిక తీర్చాలని ఓ బాలికను లైంగికంగా వేధించిన ఓ వ్యక్తిపై పోక్సో చట్టం కింద కేసు నమోదైన సంఘటన రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగూడలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ విజయ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌కు చెందిన ఓ బాలిక జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రంలోని శుభం డయాగ్నోస్టిక్ సెంటర్‌లో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తూ స్థానికంగా అద్దె రూంలో ఉంటుంది. బాలికకు ఇంతకు మించి మెరుగైన అవకాశాలు వస్తుండటంతో డయాగ్నోస్టిక్ సెంటర్ ఓనర్ శ్రీకాంత్‌ను ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్ ఇవ్వాల్సిందిగా కోరింది. సర్టిఫికెట్ ఇవ్వాలంటే లైంగిక కోరికను తీర్చాలని శ్రీకాంత్ వేధించడం మొదలు పెట్టాడు. ఈ విషయంపై బాలిక తన కుటుంబ సభ్యులకు తెలిపి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మైనర్ ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ విజయ్ తెలిపారు.

కిలో టమాట ₹5

గిట్టుబాటు ధర లేక అన్నదాత దిగాలు

- తోటల్లోనే మురుగుతున్న పంట
- పెట్టుబడి డబ్బులు కూడా రాక ఇబ్బందులు


తోటలోనే మురిగిపోతున్న టమాటాలు


తోటల వద్ద కుప్పగా పోసిన టమాటాలు

షాద్‌నగర్ అర్బన్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టపడి టమాట పంటను సాగుచేసిన రైతులకు చివరికి అప్పులే మిగిలాయి. ఎంతో ఆశతో పండించిన పంట చేతికొచ్చే సరికి రైతన్నకు గిట్టుబాటు ధర లేకపోవడంతో దిగాలు చెందతున్నాడు. మార్కెట్‌లో కిలో టమాట రూ.5కు మించి పలకకపోవడంతో రైతులు పంటను తోటల్లోనే వదిలేస్తున్నారు. మార్కెట్‌కు తెచ్చినా గిట్టుబాటు ధర లేకపోవడంతో వెనక్కి తీసుకువెళ్లి పశువులకు వేస్తున్నారు. పెట్టుబడి డబ్బులు కూడా వచ్చే అవకాశం లేకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుతడి పంటలకు అనువుగా ఉన్న షాద్‌నగర్ నియోజకవర్గంలోని భూముల్లో చాలా మంది రైతులు టమాట సాగుచేశారు. వర్షాలపై ఆధారపడి కొందరు.. బోర్ల కింద మరికొందరు సాగుచేశారు. వాతావరణం అనుకూలించడం, చాలా వరకు హైబ్రిడ్ రకం సాగుచేయడంతో టమాట ఉత్పత్తి భారీగా పెరిగింది. దాంతో షాద్‌నగర్, శంషాబాద్, హైదరాబాద్ మార్కెట్లకు తీసుకువెళ్లిన టమాటను కొనే దిక్కు కూడా లేదు. 25 కిలోల టమాట బాక్స్‌కు రూ.100 నుంచి రూ.120 వరకు ధర పలుకుతోంది. దాంతో కూలీలు, రవాణా ఖర్చులు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. కొందరు టమాటాలను తెంపకుండానే తోటల్లోనే వదిలేస్తున్నారు. నిల్వ చేసుకునే సౌకర్యంగానీ, ప్రత్యామ్నాయ ఉత్పత్తులు తయారు చేసే పరిశ్రమలుగానీ లేకపోవడంతో టమాటాలను తోటల్లోనే వదిలేసి, పశువులను మేపుతున్నారు.

ఉత్పత్తి పెరిగింది.. డిమాండ్ తగ్గింది



టమాట ఉత్పత్తి గణనీయంగా పెరిగింది.. డిమాండ్ తగ్గింది. షాద్‌నగర్ నుంచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎగుమతి చేసేవాళ్లం. ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లో టమాట ఉత్పత్తి పెరిగి, ఎగుమతి నిలిచింది. టమాట ఆధారిత ఉత్పత్తుల తయారీ పరిశ్రమలు కూడా లేకపోవడంతో ధర పూర్తిగా పడిపోయింది.

- అగ్గనూరి వీరేశ్, కమీషన్ ఏజెంట్, షాద్‌నగర్

తోటలోనే వదిలేస్తున్నాం



మార్కెట్‌లో గిట్టుబాటు ధరలేక టమాటాలను తోటలోనే వదిలేస్తున్నాం. బోర్ల కింద రెండున్నర ఎకరాల్లో పంటను సాగుచేశాం. రెండు రోజులకు 250 బాక్సులు వస్తున్నాయి. సంక్రాంతి నుంచి మార్కెట్‌కు తీసుకువెళ్తుండగా.. 25 కిలోల బాక్సుకు రూ.100 పలుకుతోంది. కిలోకు కేవలం నాలుగైదు రూపాయలు వస్తున్నాయి. కూలీలు, రవాణా ఛార్జీలు కూడా రావడం లేదు.

- చిప్పలపల్లి లక్ష్మయ్య, రైతు, మధురాపురం

కలెక్టర్ ముందే కన్నీరు



మోమిన్‌పేట్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): తన భూమిని ఇతర వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేశారని కలెక్టర్ ముందే ఓ రైతు కన్నీరు పెట్టుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రంలో సర్వే నెం.661లో ఇజ్రాచిట్టింపల్లి గ్రామానికి చెందిన సీత్యానాయక్‌కు ఎకరా 10గుంటల సాగు భూమి ఉంది. అయితే ఈనెల 16న తమకు తెలియకుండా కొందరు అట్టి భూమిని జీపీఏ ఇతర వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారని సీత్యానాయక్ కుమారుడు ధన్నునాయక్ వాపోయాడు. ఇందుకు స్పందించిన కలెక్టర్ పూర్తి విచారణ జరిపి బాధిత రైతులకు న్యాయం చేయాలని ట్రెయినీ కలెక్టర్, మోమిన్‌పేట్ తహసీల్దార్ మనోహర చక్రవర్తిలను ఆదేశించారు. సమగ్ర విచారణ జరిపి నివేదికను కలెక్టర్‌కు అందిస్తామని అధికారులు తెలిపారు.

దళిత వర్గీకరణ సాధనే లక్ష్యం

యాచారం, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం దళిత వర్గీకరణ చేసేదాకా తమ పోరాటం ఆపేది లేదని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రావుగళ్లబాబు అన్నారు. సోమవారం యాచారం మండల కేంద్రంలోని డీఎస్‌ఆర్ గార్డన్‌లో నియోజకవర్గ స్థాయి ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశాన్ని మండల అధ్యక్షుడు శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించారు. వచ్చే నెల 7న నగరంలో లక్ష డప్పులతో దండోరా మోగించి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తామన్నారు. సమావేశంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సోషలిస్ట్ పార్టీ ఇన్‌చార్జి కాళ్ల పాండు, నాయకులు శివకృష్ణ, బాలరాజు, బోడ రాజు, మూలి మహేష్ తదితరులున్నారు.

ప్రజలకు భరోసాగా కాంగ్రెస్


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అంటే ప్రజలకు భద్రత, భరోసా అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలంలో సోమవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఖానాపూర్ గ్రామ పంచాయతీ కర్కస్ తండాకు చెందిన సభావట్ మన్నికి మంజూరైన రూ. 10 లక్షల పోస్టల్ బీమా చెక్కును అధికారులు, స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. వెల్జాల గ్రామంలో ఫిబ్రవరి 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే శ్రీ వేదాద్రి లక్ష్మీనర్సింహ స్వామి బ్రహ్మోత్సవాల బ్రోచర్‌ను ఆలయ ధర్మకర్త శ్రీనివాస మూర్తితో కలిసి ఆవిష్కరించారు. అర్హులైన పేదలకు పక్కా ఇళ్లు, రేషన్ కార్డులు అందిస్తామన్నారు. ఖానాపూర్ గ్రామంలో రూ. 150 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలో పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ శాఖల పరిధిలోని అన్ని బీటీ రోడ్లను ఆధునీకరిస్తామన్నారు. రోడ్ల నిర్మాణానికి రూ.500 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా రూ.295 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో కల్వకుర్తికి మహర్దశ ఏర్పాడిందన్నారు. రాష్ట్రంలో ప్రజారంజక పాలన చూసి ఓర్వలేని విపక్షాలు కుట్ర రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం బీఆర్‌ఎస్ తుడిచిపెట్టుకుపోవడం ఖాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి రాష్ట్ర సభ్యుడు బాలాజీ సింగ్, పీఏసీఎస్ ఛైర్మన్ గట్ల కేశవ రెడ్డి, నాయకులు చర్ల వెంకట్ రెడ్డి, చెన్నారెడ్డి, అశోక్ బాబు, నర్సింహులు, అజీజ్, ఆరీఫ్, రహీమ్, జక్కు అనంత రెడ్డి, కల్లు పెంటారెడ్డి, వెంకట్ రెడ్డి, దామోదర్‌రెడ్డి, గుద్దేటి శ్రీను, పెద్దయ్య, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో వికారాబాద్ బల్దియా

- టీయూఎఫ్‌ఐడీసీ కింద రూ.60 కోట్లు మంజూరు
- మున్సిపల్ ఛైర్‌పర్సన్ మంజులారమేశ్
- 11అంశాలతో కూడిన అజెండా ఏకగ్రీవం


మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ మంజులరమేశ్

వికారాబాద్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): 11 అంశాలతో కూడిన అజెండాను ఏకగ్రీవంగా కౌన్సిల్ సభ్యులు ఆమోదించినట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ మంజులారమేశ్ తెలిపారు. సోమవారం వికారాబాద్ బల్దియా కార్యాలయంలో చివరి కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందన్నారు. ఇందులోభాగంగానే ప్రస్తుతం స్పీకర్ సహకారంతో వికారాబాద్ మునిసిపల్ అభివృద్ధికి కొత్తగా రూ.60 కోట్ల టీయూఎఫ్‌ఐడీసీ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. పట్టణ అభివృద్ధికి రూ. 10 కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులు కూడా త్వరలోనే మంజూరు కానునానయని ఆమె తెలిపారు. సమావేశంలో వైస్ ఛైర్‌పర్సన్ శంషాద్ బేగం, కాంగ్రెస్ పార్టీ బల్దియా ఫ్లోర్‌లీడర్ సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కమిషనర్ జాకీర్ అహ్మద్ మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి

శామీర్‌పేట, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని నూతన ఛైర్మన్ పెండం లక్ష్మీనారాయణ అన్నారు. తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్‌లో గల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రభుత్వ దేవాదాయ, ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికైన నూతన ధర్మకర్తల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ నూతన ఛైర్మన్‌గా దేవరయాంజాల్‌కు చెందిన పెండం లక్ష్మీనారాయణ(నాని), అదేవిధంగా నూతన ధర్మకర్తలుగా ఎల్లంకి భారతి, వలందాస్ మురళీగౌడ్, బీమిడి నీలంసంజీవరెడ్డి(కొండల్‌రెడ్డి), హరిగోపాల్, హరికృష్ణ, తూంకుంట జగదీశ్‌గౌడ్, ఎక్స్ అఫిషియో మెంబర్‌గా కందాల రామాచార్యులులను దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ మోహన్ ప్రమాణస్వీకారం చేయించారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం


రుణమాఫీ చేయాలంటూ అంబేడ్కర్ విగ్రహానికి వినతిప్రతం ఇస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

షాబాద్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని మాజీ జడ్పీటీసీ జడల రాజేందర్‌గౌడ్, సర్దార్‌నగర్ ఏఎంసీ మాజీ ఛైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గూడూరు నర్సింగ్ రావు ఆరోపించారు. సోమవారం షాబాద్ మండల కేంద్రంలో రైతులకు రుణమాఫీ చేయాలని, రైతుభరోసా అందించాలని అంబేడ్కర్ విగ్రహానికి వినతిప్రతం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... షాబాద్‌లో కేటీఆర్ రైతు ధర్నా జరిగిన ప్రదేశాన్ని కాంగ్రెస్ నాయకులు నీళ్లు, కల్లాపి చల్లి శుద్ధి చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ఈ నెల 26 నుంచి రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. కేసీఆర్ హయాంలో రైతు ఆనందంగా ఉన్నాడన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కేతన రమేష్, శ్రీనివాస్‌గౌడ్, రాంచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, నర్సింహులు, చంద్రశేఖర్, దేవేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, నాయకులు రాంచందర్, శ్రీనివాస్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, భూపాల్ రెడ్డి, మల్లేష్, వెంకట్‌రెడ్డి, ముఖ్రంఖాన్, రైతులు పాల్గొన్నారు.

జేపీ దర్గాలో భక్తులపై వ్యాపారుల దాడి

కొత్తూర్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): తమ దగ్గర పూజా సామగ్రి కొనుగోలు చేయలంటూ దర్గాకు వచ్చే వాహనాలను బలవంతంగా నిలిపి భక్తులపై వ్యాపారస్తులు దాడులకు పాల్పడుతున్నారు. స్థానిక ఎస్‌ఐ శ్రీనివాస్ కథనం ప్రకారం.. జేపీ దర్గా ఉర్సు రెండు రోజుల క్రితం ముగియగా భక్తుల రద్దీ కొనసాతుంది. సోమవారం దర్శనం కోసం హైదరాబాద్ నుంచి పలువురు భక్తులు బైక్‌లపై దర్గాకు వచ్చారు. ఇన్ముల్‌నర్వ రహదారిలో ఉన్న పూల దుకాణాలకు చెందిన పలువురు వారిని అడ్డగించి పూజాసామగ్రి కొనుగోలు చేయాలని బలవంతం చేశారు. భక్తులు అంగీకరించకపోవడంతో మాటామాట పెరగడంతో వ్యాపారస్తులు భక్తులపై కర్రలు, చేతులతో దాడి చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. గాయపడ్డ వారిని ఆస్పత్రికి తరలించారు. దాడికి పాల్పడిన సద్దాం, బురాన్, ఫయాం, షేక్ అఫ్రోజ్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దర్గా ఆవరణలో రంగులరాట్నం వద్దకు వచ్చిన కొందరు భక్తులతో సిబ్బంది గొడవ పడడంతో అక్కడ కూడా ఘర్షణ తలెత్తిందని పలువురు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తెలుగు పాటకు ఆస్కార్ 95ఏళ్లలో మొదటిసారి

ఆస్కార్ అవార్డు గ్రహీత కేఎస్ చంద్రబోస్



ఘట్‌కేసర్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): 95ఏళ్ల ఆస్కార్ చరిత్రలో సంపూర్ణ భారతీయ చిత్రానికి మొట్టమొదటి ఆస్కార్ అవార్డు నాటునాటు పాట దక్కించుకుందని సినీ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత కేఎస్ చంద్రబోస్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని చౌదరిగూడ విజయపురి కాలనీలో గల విజయరత్న సీబీఎస్‌ఈ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆదివారం రాత్రి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇప్పటి వరకు 870సినిమాల్లో 3వేల 700వందలకు పైగా పాటలు రాసినట్లు గుర్తుచేశారు. తాను మొదటిసారి 1995లో మొదటిపాట రాశానని తెలిపారు. ఒక్కటైనా జాతీయ పురస్కారం పొందాలని అనుకునేవాడినని, ప్రతీ సంవత్సరం పాటరాసి పంపేడినని గుర్తుచేసుకున్నారు. 2023లో తన కల నెరవేరిందని, నాలుగు అంతర్జాతీయ అవార్డులు వరించాయని తెలిపారు. అందులో ఎంతో విశిష్టమైనది ఆస్కార్ అవార్డు అని చెప్పారు. ఆస్కార్ అవార్డు బరువు ఐయిదు కేజీలే అయినప్పటికీ అది 140కోట్ల భారతీయుల గెలుపు బరువని అభివర్ణించారు. అనంతరం ఆయన రచించిన పలు పాటలను ఆలకించారు. విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించేందుకు శ్రమించాలన్నారు. అనంతరం వివద పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కె.విజయసేనారెడ్డి, ఎం.నరేంద్రనాథ్, ఎం.నర్సింహారావు, కె.శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠాలు చెప్పడం లేదంటూ కళాశాలకు తాళం వేసిన విద్యార్థులు


కళాశాల ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులు

తాండూరు, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : ఫీజులు దండుకుంటూ చదువులు చెప్పడం లేదంటూ సోమవారం వికారాబాద్ జిల్లా తాండూరులోని ఓ డిగ్రీ కళాశాల గేట్‌కు విద్యార్థులు తాళం వేసి ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని శ్రీసాయి డిగ్రీకళాశాలలో డిగ్రీ మూడు సంవత్సరాలు కలిపి మొత్తం 300 మంది వరకు విద్యార్థులున్నారు. గతేడాది నవంబర్‌లో పరీక్షలు కూడా నిర్వహించారు. అప్పటి నుంచి అరకొరగా తరగతులు నిర్వహిస్తున్నారని, రెండు నెలలుగా ఎలాంటి తరగతులు నిర్వహించడం లేదని ఆగ్రహించిన విద్యార్థులు కళాశాలకు తాళం వేశారు. పలు మార్లు కరస్పాండెంట్, నిర్వాహకులకు విన్నవించినా పెడచెవిన పెట్టడంతో విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాలలో చదువులు చెప్పకుండా అధ్యాపకులు తమ భవిష్త్ జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. విద్యార్థులకు బీసీసంఘం పట్టణ అధ్యక్షులు సాయి తదితరులు మద్దతు తెలిపారు.

పాఠశాల హెచ్‌ఎంపై దాడి హేయం


మాట్లాడుతున్న వెంకటరత్నం

నవాబుపేట, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములుపై దాడి హేయమని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వెంకటరత్నం అన్నారు. నవాబుపేట, మీనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సోమవారం మధ్యాహ్న భోజన సమయంలో నిరసన తెలిపారు. దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేసేంత వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు బాలేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, గోవిందమ్మ, వెంకటయ్య, మాణిక్ ప్రభు, మల్లేశం, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్: తుక్కుగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములుపై దాడికి నిరసనగా సోమవారం బొంరాస్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రవీందర్‌గౌడ్, నాయకులు గౌరారం గోపాల్, శివరాజ్, మల్లేశ్, అనిల్‌కుమార్, వెంకటేశ్, మల్లయ్య పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలి


సమావేశంలో బీజేపీ నాయకులు

మేడ్చల్ టౌన్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్‌లో చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణలో స్థలాలు కోల్పోయిన బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు నారెడ్డి నందారెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు సోమవారం మేడ్చల్‌లో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర నాయకుడు నారెడ్డి నందారెడ్డి మాట్లాడారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయ నుంచి మండలంలోని ఎల్లంపేట గ్రామం వరకు గల 44వ నంబర్ జాతీయ రహదారి విస్తరణలో స్థలాలు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం తగిన పరిహారం చెల్లించలేదని ఆరోపించారు. ఈవిషయమై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్‌కు స్థానిక బీజేపీ శాఖ తరఫున ప్రత్యేకంగా వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ జిల్లా ఉపాధ్యక్షుడు గౌరారం జగన్ గౌడ్, మేడ్చల్ పట్టణ అధ్యక్షురాలు శైలజ, ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్, నాయకులు వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు.

ఇళ్లు, నాపరాతి గుట్టలకూ రైతు బంధు ఇచ్చారు!


నాపరాళ్ల గని భూములను పరిశీలిస్తున్న తహసీల్దార్ వెంకటేష్

బషీరాబాద్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల పరిధిలోని వ్యవసాయేతర భూములు, నాపరాళ్ల గుట్టలకు పెద్ద ఎత్తున రైతుబంధు పథకం కింద చెల్లింపులు జరిగినట్లు తేలింది. రైతుభరోసా పథకాన్ని ఈనెల 26 నుంచి అమలు చేసేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి వ్యవసాయేతర భూముల సర్వే చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సర్వేలో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. మండలంలోని క్యాద్గీరా, కొర్విచెడ్, నవాల్గ తదితర గ్రామాల పరిధిలో 374.02 ఎకరాల నాపరాళ్ల గనులు, గుట్టలు సాగు యోగ్యంగా లేనట్లు అధికారులు గుర్తించారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో 94.33 ఎకరాల ఇళ్ల స్థలాలుగా మారిన భూములు కూడా ఉన్నట్లు అధికారులు తేల్చారు. సర్వే నంబర్ల వారీగా మొత్తం 490.3 ఎకరాలు ఉన్నట్లు గుర్తించారు. జీవన్గిలో బ్రిడ్జి ఇరువైపుల అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి 10 ఎకరాలు ప్రభుత్వం కొనుగోలు చేసి స్వాధీనం చేసుకోవడంతో ఆ భూములను వ్యవసాయేత భూములుగా గుర్తించి రైతుల పేర్లను తొలగించనున్నారు. ఇలా గత ఆరేళ్లలో ఆయా భూములకు రైతు బంధు పేరిట రూ.కోట్లలో నిధులు దుర్వినియోగమైనట్లు తెలుస్తోంది. ఈ విషయమై బషీరాబాద్ తహసీల్దార్ వెంకటేష్‌ను వివరణ కోరగా మండలంలో నిర్వహించిన రైతుభరోసా సర్వేలో 490.3 ఎకరాల వ్యవసాయేతర భూములను గుర్తించినట్లు తెలిపారు. క్యాద్గీరా, కొర్విచెడ్, నవాల్గ గ్రామ శివారుల్లో నాపరాళ్ల తవ్వకాలు జరిపిన పనికి రాని భూములు అధికంగా ఉన్నాయని చెప్పారు. భూముల రైతు పేర్లు, వివరాలను గ్రామ సభల్లో మరోసారి చదివి వినిపిస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం ధరణి పోర్టల్‌లో నుంచి అట్టి భూములను తొలగిస్తామని స్పష్టం చేశారు.

డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


భవానీనగర్‌లో డ్రైనేజీని శుభ్రం చేస్తున్న కార్మికుడు

తాండూరు, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): ఈనెల 19వ తేదీన ఆంధ్రజ్యోతిలో 'కాలనీలు కంపు కంపు' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.వెంకటయ్య సోమవారం భవాని నగర్‌లో పేరుకు పోయిన మురుగును తొలగించాలని జవాన్ శ్రీనివాస్‌ను ఆదేశించారు. దీంతో జవాన్ శ్రీనివాస్ దాదాపు కిలోమీటర్లు దూరం ఉన్న పేరుకుపోయిన మురుగును మున్సిపల్ కార్మికులతో శుభ్రం చేయించారు. దాదాపు నెల రోజులుగా డ్రైనేజీల్లో చెత్తా చెదారం నిండి మురుగు నిలవడంతో రోడ్డుపై పారిందని కాలనీవాసులు తెలిపారు. ఎట్టకేలకు సమస్య పరిష్కారం కావడంతో హర్షం వ్యక్తం చేశారు.

నిఘా నీడలో ఇంటర్ ప్రాక్టికల్స్

(5వ పేజీ తరువాయి)

కొనసాగే విధంగా చర్యలు చేపట్టింది. ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థుల కంటే ప్రైవేట్ కళాశాలల విద్యార్థులకు ఎక్కువ మార్కులు వస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. ప్రాక్టికల్ పరీక్షల పర్యవేక్షణకు వచ్చే ప్రభుత్వ కళాశాలల లెక్చరర్లను కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలల నిర్వాహకులు ముందుగానే తమకు అనుకూలంగా మార్చుకుని మార్కులు ఎక్కువ వేయించుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఈసారి ఇంటర్ విద్యా మండలి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది.

జిల్లాలో 48 పరీక్ష కేంద్రాలు...

ఎంపీసీ, బైపీసీ విద్యార్థులతో పాటు ఒకేషనల్ విద్యార్థులకు సైతం ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా మొత్తం 48 కేంద్రాలు ఏర్పాటు చేయగా, వాటిలో 38 జనరల్, 10 ఒకేషనల్ పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. సైన్స్ విద్యార్థుల్లో సెకెండియర్ విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కానుండగా, ఒకేషనల్ విభాగంలో ఫస్టియర్, సెకెండియర్ విద్యార్థులు హాజరు కానున్నారు. ఈ ఏడాది జిల్లాలో 15,358 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాసేందుకు దరఖాస్తు చేసుకోగా, వారిలో ఫస్టియర్ పరీక్షలకు 6,905, సెకెండియర్ 8,453 మంది ఉన్నారు. వీరిలో 6,775 మంది ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో సెకెండియర్ సైన్స్ విద్యార్థులు



4,632 మంది, ఒకేషనల్ విభాగంలో ఫస్టియర్ విద్యార్థులు 791, సెకెండియర్ విద్యార్థులు 1,352 మంది ఉన్నారు.

పకడ్బందీగా ప్రాక్టికల్స్ పరీక్షలు



ఇప్పటికే పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా కళాశాలల నిర్వాహకులను ఆదేశించాం. ప్రాక్టికల్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ప్రాక్టికల్స్‌కు అవసరమైన రసాయనాలు, పరికరాల కోసం ఒక్కో ప్రభుత్వ కళాశాలకు రూ.25 వేలు కేటాయించింది. ప్రభుత్వ కళాశాలలతో పాటు ప్రైవేట్ కళాశాలల విద్యార్థులను ప్రాక్టికల్ పరీక్షలకు సన్నద్ధం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.

- శంకర్‌నాయక్, జిల్లా ఇంటర్ నోడల్ అధికారి

రెండు బ్యాచ్‌ల్లో పరీక్షల నిర్వహణ

ఎంపీసీ విద్యార్థులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రాక్టికల్ పరీక్షలు ఉండగా, బైపీసీ విద్యార్థులకు బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమెస్ట్రీ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఒకేషనల్ విద్యార్థులకు సంబంధిత కోర్సుల ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు కొనసాగనుండగా, రోజూ ఉదయం, మధ్యాహ్నం రెండు బ్యాచ్‌లలో పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ పరీక్షలు నిర్వహిస్తారు.

తరగతులు సక్రమంగా జరగకున్నా..

ప్రభుత్వ కళాశాలల్లో సైన్స్ లాబ్‌ల్లో అవసరమైన పరికరాలు, రసాయనాలు లేకపోయినా ప్రయోగ తరగతులు నిర్వహిస్తున్నారు. కాగా, ప్రైవేట్ కళాశాలల్లో కొన్ని కళాశాలల్లో ప్రాక్టికల్ తరగతులు నిర్వహిస్తుండగా, కార్పొరేట్, పేరున్న ప్రైవేట్ కళాశాలల్లో ప్రాక్టికల్స్ సక్రమంగా నిర్వహించడం లేదనేది ఇంటర్ విద్యా మండలి ఉన్నతాధికారులు గుర్తించారు. దీంతో ప్రాక్టికల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టారు. ప్రాక్టికల్ పరీక్షల పర్యవేక్షణకు కేంద్రాల్లో చీఫ్ సూపరింటెండెంట్లతో పాటు డిపార్ట్‌మెంటల్ అధికారులను నియమించే అంశం ఉన్నతాధికారుల పరిశీలనలో ఉంది.

రద్దయిన లేఅవుట్‌లో ప్లాట్ల విక్రయం

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): రద్దయిన లేఅవుట్‌లో రియల్ బ్రోకర్లు ప్లాట్లు విక్రయించి అమాయకులను బలిచేస్తున్నారని బిల్డర్ అలూరి వెంకటేష్ తెలిపారు. సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆదివారం ఏకశిల నగర్ ప్లాట్స్ ఓనర్ అసోసియేషన్ సమావేశానికి మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై తాను ఏకశీలనగర్ ప్లాట్లను కబ్జా చేశారనడంతో వాస్తవం లేదన్నారు. 1985లో కొర్రెముల రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్లు 739 నుంచి 749ల్లోని 149 ఎకరాల్లో చేసిన ఏకశీలనగర్ లేఅవుట్‌ను నాటి జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) 2006లో రద్దు చేశారని, దీంతో ప్లాట్ల ఓనర్లు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే కోర్టు 2010లో తిరిగి రద్దు చేసి ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. ఏకశీలనగర్ లేఅవుట్ పూర్తిగా రద్దయిన తరువాత 2007లో సర్వేనెంబర్లు 739, 740, 741, 742ల్లోని 47 ఎకరాల 25గుంటల భూమిని యజమానుల నుంచి తాను కొనుగోలు చేసి పట్టాదారు పాసుపుస్తకాలు పొందినట్లు వెంకటేష్ తెలిపారు. ఇందుకు సంబంధించి అన్ని డాక్యుమెంట్లు తనవద్ద ఉన్నాయన్నారు. ఏకశీలనగర్ ప్లాట్ల ఓనర్స్ అన్ని కేసుల్లో ఓడిపోయారని చేసేది లేక రాజకీయ నాయకులు, అధికారుల చుట్టు తిరుగుతున్నారన్నారు. రాజకీయ నాయకులు, అధికారులు కోర్టు ఆదేశాలను గౌరవించాలని వెంకటేష్ హితువు పలికారు.

అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదు

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఘట్‌కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్రె రాజేష్‌తో పాటు పలువురు నాయకులు హెచ్చరించారు. చౌదరిగూడలోని మక్తలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. ఏకశిలనగర్ ప్లాట్ల వివాదంలో కాంగ్రెస్ నేత మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డిపై విమర్శలు చేయడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకశిలానగర్‌లో కొందరు వ్యాపారులు తమ స్వలాభం కోసం ప్లాట్ల యాజమానులను నిండాముంచుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, నాయకులు ఆంజనేయులు, కుమార్, బోజిరెడ్డి, నర్సింగరావు, నర్సింహా, జంగయ్య పాల్గొన్నారు.

నగర పంచాయతీగా ఏర్పాటు చేయొద్దు

మోమిన్‌పేట్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): మోమిన్‌పేట్ మండల కేంద్రాన్ని నగర పంచాయతీగా ఏర్పాటు చేయొద్దని గ్రామస్థులు సోమవారం ఎంపీడీవో విజయలక్ష్మికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోమిన్‌పేట్‌ను నగర పంచాయతీగా ఏర్పాటు చేస్తే ఉపాధిహామీ పథకం నిర్వీర్యమై కూలీ చేసేందుకు వీలు లేకుండా పోతుందన్నారు. పన్నులు పెరిగి సామాన్య ప్రజలకు భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు స్పందించిన ఎంపీడీవో ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

దోమ, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండాయిపల్లికి చెందిన బుడ్డ రామయ్యకు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ.44వేల చెక్కును సోమవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఆంజనేయులు, వెంకటయ్య, భీమయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు మహేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

మోమిన్‌పేట్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మోమిన్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ అరవింద్ తలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన గజ్జల సుదర్శన్‌గౌడ్ కుమారుడు గజ్జల శివశంకర్ గౌడ్(28) ఇంటి దగ్గరే ఉంటూ కిరాణ దుకాణం నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. ఈక్రమంలో ఈనెల 19వ తేదీన నందివాగు సమీపంలోని తమ సొంత పొలానికి వెళ్లివస్తానని బయల్దేరి వెళ్లాడు. ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు అనుమానం వచ్చి అక్కడికి వెళ్లి చూడగా బావిలో మృతదేహం కనిపించింది. దీంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని మర్పల్లి ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి గజ్జల సుదర్శన్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రెండు బైకులు ఢీ.. ముగ్గురికి గాయాలు

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): కళాశాలకు బైక్‌పై వెళ్లుతున్న విద్యార్థులు మరో బైక్‌ను ఢీకొట్టిన ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని బోగారంలోని హోలీమేరి కళాశాలలో సెకండియర్ చదువుతున్న చరణ్‌కుమార్, సత్యప్రకాష్‌లు సోమవారం ఉదయం కళాశాలకు బైక్‌పై వెళ్తుతుండగా కొండాపూర్ సమీపంలోని విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఘట్‌కేసర్ వైపు వస్తున్న గులాం అహ్మద్, మహేశ్వర్ బైక్‌లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సత్యప్రకాష్ తలకు బలమైన గాయం కాగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణకు యత్నం

- జేసీబీ, ట్రాక్టర్ స్వాధీనం


ప్రభుత్వ భూమిని చదును చేస్తున్న వ్యక్తులతో మాట్లాడుతున్న అధికారులు

మర్పల్లి, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునేందుకు కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని చదును చేస్తుండగా అధికారులు అడ్డుకున్నారు. మర్పల్లి మండలంలోని కోట మర్పల్లి గ్రామంలో సర్వే నెం.98, 92లో గల ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గత రెండు, మూడు రోజులుగా జేసీబీతో చదును చేస్తూ ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారు. సమాచారం అందుకున్న మర్పల్లి తహసీల్దార్ మునిరోద్దీన్, ఎస్సై సురేశ్ సోమవారం ఘటనాస్థలానికి చేరుకొని అక్కడ జేసీబీ, ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు.

సాగుకు యోగ్యం కానివి 14,430 ఎకరాలు

(5వ పేజీ తరువాయి)

మూడుచింతలపల్లి, దుండిగల్, గండిమైసమ్మ మండలాల్లో సాగుకు యోగ్యం కాని భూముల అధికారులు ఇప్పటికే గుర్తించారు. అదేవిధంగా రేషన్‌కార్డుల్లో మార్పులు, చేర్పులకు 1,21,696 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. కులగణనలో 12,547 మందికి రేషన్‌కార్డులు లేనట్లు అధికారులు గుర్తించారు. మార్పులు, చేర్పులతో పాటు కులగణనలో అధికారుల దృష్టికి వచ్చిన వారికి మొదట రేషన్‌కార్డులు అందజేయనున్నట్లు తెలుస్తోంది. వీరి వివరాలను కూడా గ్రామ సభల్లో ప్రజల సమక్షంలో వెల్లడించనున్నారు.

24వరకు గ్రామ, వార్డు సభలు

రైతుభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై అధికారులు గుర్తించిన లబ్ధిదారుల వివరాలను గ్రామ, వార్డు సభల ద్వారా ఆమోదం పొందేందుకు జిల్లాలోని 62 గ్రామాల్లో నేటి నుంచి 24వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు గ్రామ సభలు నిర్వహించనున్నారు. ఈ గ్రామ సభల్లో ఆయా ప్రభుత్వ సంక్షేమాల లబ్ధిదారుల వివరాలను గ్రామసభల ద్వారా ఆమోదం పొందేందుకు వివరాలను వెల్లడించనున్నారు.

గ్రామసభలను వినియోగించుకోవాలి


పరిగి: ప్రజాపాలన కౌంటర్ దగ్గర ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ అశోక్, కౌన్సిలర్లు

పరిగి: ఆరుగ్యారంటీల అమలులో భాగంగా నేడు (మంగళవారం) నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలను వినియోగించుకోవాలని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి కోరారు. పరిగి మునిసిపల్ కార్యాలయం అవరణ గ్రామ సభల్లో భాగంగా ఫిర్యాదుల కౌంటర్‌ను సోమవారం ప్రారంభించారు. ప్రస్తుతం కొత్తగా ఇస్తున్న రేషన్‌కార్డుల్లో ఇంకా రాని వారు ఉంటే, ఈ గ్రామ సభల్లో తిరిగి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. పరిగి నియోజకవర్గంలోనే 1.49లక్షల ఎకరాలకు రూ.90కోట్లు, రైతుభరోసా కింద 26న జమ అవుతాయని తెలిపారు. ఈ సమావేశంలో మునిసిపల్ చైర్మన్ ఎం.అశోక్, వైస్‌చైర్మన్ ప్రసన్నలక్ష్మి, కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

దోమ: ఈ నెల 21 నుంచి 24 వరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం గ్రామ సభలు నిర్వహించనున్నట్లు మండల ప్రత్యేకాదికారి హనుమంతరావు తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో మహేశ్‌బాబు, తహసీల్దార్ పురుషోత్తం పాల్గొన్నారు.

తాండూరు రూరల్: మండలంలోని 33 పంచాయతీల్లో నేటి(మంగళవారం) నుంచి ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విశ్వప్రసాద్ తెలిపారు. నేడు అల్లాపూర్, బిజ్వార్, చిట్టిఘనాపూర్, గోనూరు, ఎల్మకన్నె, గుంతబాస్పల్లి, కొత్లాపూర్ ఖుర్ధు, మల్కాపూర్, పర్వతాపూర్, రాంపూర్‌మీదితండా, వీర్‌శెట్టిపల్లి గ్రామసభలు జరుగుతాయని తెలిపారు.

బషీరాబాద్: నేడు మండలంలోని దామర్‌చెడ్, ఇస్మాయిల్‌పూర్, కంసాన్‌పల్లి(బి), కాశీంపూర్, కొత్లాపూర్, కుప్పన్‌కోట్, మైల్వార్, హంక్యానాయక్‌తండా, నవాంద్గీ, వాల్యానాయక్‌తండాలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయ్‌కుమార్ తెలిపారు.

దుద్యాల: మండలంలోని అల్లిఖాన్‌పల్లి, ఈర్లపల్లి, ఎక్కచెరువు తండా, సాగారం తండాలో నేడు గ్రామసభల నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకన్నగౌడ్, తహసీల్దార్ కిషన్‌నాయక్ తెలిపారు.

బొంరాస్‌పేట్: మండలంలోని మదన్‌పల్లి తండా, చౌదర్‌పల్లి, సాలిండాపూర్, కుబ్యానాయక్‌తండా, మూడుమామిళ్ల తండా, టేకులగడ్డ తండా, బుర్రితండా, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో నేడు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

మర్పల్లి: నేటి నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజమల్లయ్య సోమవారం తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12వరకు, మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4గంటల వరకు గ్రామ సభలు నిర్వహించన్నుట్లు తెలిపారు.

ధారూరు: ఈనెల 21నుంచి 23వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నర్సింహులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం 1.30గంటల నుంచి సాయంత్రం 3.30 గంటల వరకు గ్రామ సభలు కొనసాగుతాయని ఆయన చెప్పారు.

చౌడాపూర్: మండలంలో 50 ఎకరాల 18 గుంటలు వ్యవసాయేతర భూమి ఉందని మండల వ్యవసాయ అధికారిణి పరిమళ, తహసీల్దార్ ప్రభు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

శామీర్‌పేట: మండలంలో ఈ నెల 21 నుంచి 24 వరకుగ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మమతాబాయి తెలిపారు. ఈ నెల 21 న ఉదయం 8 గంటలకు అలియాబాద్ గ్రామ పంచాయతీ వద్ద గ్రామ సభను ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. బొమ్మరాసిపేట, బాబాగూడలోనూ గ్రామసభలు ఉంటాయన్నారు. తూంకుంట పరిధిలోని 16 వార్డుల్లో ఈనెల 21 నుంచి 22 వరకు సభలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ తెలిపారు.

నవాబుపేట: మండలంలోని అత్తాపూర్, అక్నాపూర్ గ్రామాల్లో నేడు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అనురాధ తెలిపారు.

ఘట్‌కేసర్ రూరల్: మండలంలోని మాధారం, అంకుశాపూర్, మర్రిపల్లిగూడ గ్రామాల్లో నేడు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గీతారెడ్డి తెలిపారు. 22న అవుషాపూర్, ఘనాపూర్, వెంకటాపూర్ గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

కీసరరూరల్: నేటి నుండి వార్డు సభలు నిర్వహించనున్నట్లు నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24 వరకు మున్సిపల్ పరిధిలో రోజుకు ఆరు వార్డుల చొప్పున ఈ సభలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి


తాండూరు రూరల్: ఎల్మకన్నెలో భూముల సర్వేను పర్యవేక్షిస్తున్న సబ్‌కలెక్టర్

తాండూరు రూరల్: ప్రభుత్వం రైతుభరోసా కల్పించేందుకు నిర్వహిస్తున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మండలంలోని ఎలక్మకన్నె గ్రామంలో నిర్వహిస్తున్న రైతుభరోసా సర్వేను సోమవారం ఆయన పరిశీలించారు. తాండూరు తహసీల్దార్ తారాసింగ్‌ను సాగుకు యోగ్యం కాని భూముల గుర్తింపుపై క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ సందీప్, ఏఈవో శ్రీనివాస్ ఉన్నారు.

కులకచర్ల: మండల పరిధిలో 55 ఎకరాల వ్యవసాయేతర భూములను గుర్తించినట్లు తహసీల్దార్ మురళీధర్ తెలిపారు. ఆయన సోమవారం మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాల్లో గత నాలుగు రోజులుగా సర్వే నిర్వహించామన్నారు. అదేవిధంగా కొత్త రేషన్ కార్డుల కోసం మండంలో 1088 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. గ్రామాల వారీగా పరిశీలన చేపట్టగా 8దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్లు తెలిపారు.

ఉచిత కంటి పరీక్షలు అభినందనీయం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు రూరల్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): ఉచిత కంటి పరీక్షలు అభినందనీయమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కరన్‌కోట్ గ్రామంలో సోమవారం శంకర కంటి ఆసుపత్రి, ఎల్ఎన్ఆర్ యువసేనా సౌజన్యంతో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో 450 మందికి కంటి స్కానింగ్ చేయించి 70మందికి పైగా శస్త్ర చికిత్సలకు పంపినట్లు ఎల్ఎన్ఆర్ యువసేనా ప్రతినిధి లొంక నర్సింహులు తెలిపారు. కాగా, తాండూరు మండలం బెల్కటూర్ గ్రామ శివారులో వాడుక వద్ద నిర్మిస్తున్న కల్వర్టును నాణ్యత ఉండేలా నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అండ్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. సోమవారం తాండూరు నుంచి కరన్‌కోట్ వెళుతుండగా మార్గమధ్యలో బెల్కటూర్ వద్ద నిర్మాణం చేపడుతున్న కల్వర్టు పనులను ఆయన పరిశీలించారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

తాండూరు/యాలాల: ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. ఆయన యాలాల మండల ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండలానికి చెందిన 85 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా తాండూరు పట్టణానికి చెందిన 110 మంది లబ్దిదారులకు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

ఘట్‌కేసర్ రూరల్ జనవరి 20 (ఆంధ్రజ్యోతి): పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందేవిధంగా చూడాలని కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవిమహిపాల్‌గౌడ్ డిమాండ్ చేశారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్‌నాయకులు తమ కార్యకర్తలకే సంక్షేమపథకాలు వర్తింపజేస్తామనడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ మాదవరెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్, మేనేజర్ వెంకట్‌రెడ్డి, కౌన్సలర్లు అనురాధ, బొక్క సంగీత, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

చౌడాపూర్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. సోమవారం చౌడాపూర్ మండలంలోని మందిపాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంఈవో రాంచందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ యాదమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు గుంతల రోడ్లు ఇప్పుడు కనిపిస్తున్నాయా?

వికారాబాద్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌కు గుంతల రోడ్లు ఇప్పుడు కనిపిస్తు న్నాయా? అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఆయన సోమవారం మునిసిపల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆనంద్ వికారాబాద్ ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని విమర్శించారు. తిరుపతిరెడ్డికి పదవి లేదంటున్నారని, ముఖ్యమంత్రి సోదరుడిగా ఆయనను గౌరవిస్తున్నామని తెలిపారు. అయితే గతంలో కలెక్టర్ కేసీఆర్ కాళ్లు మొక్కిన సందర్భాన్ని గుర్తుచేశారు. మీరు చేస్తే మంచి మేము చేస్తే తప్పా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే బురదచల్లే మాటలు మానుకోవాలని సూచించారు.

రూ.3.80కోట్లతో అభివృద్ధికి ఆమోదం

కీసర రూరల్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు నిరంతరం కృషి చేసామని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో చేపట్టనున్న సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తదితర అభివృద్ధి పనులకు రూ.3.80కోట్లు కేటాయిస్తూ తీర్మానం ప్రవేశ పెట్టగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ మల్లేష్‌యాదవ్, కమిషనర్ భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

టీఎస్‌యూటీఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

పరిగి: టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం పరిగిలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎం.లాల్‌కృష్ణప్రసాద్, వెంకటయ్య పాల్గొన్నారు.

కళాశాలలో రోట్రాక్ట్ క్లబ్ ఏర్పాటు

మేడ్చల్ టౌన్: విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించే రోట్రాక్ట్ క్లబ్‌ను గుండ్లపోచంపల్లి మైసమ్మగూడ సేయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ఏర్పాటు చేశారు. పీహెచ్ఎఫ్ఆర్, టీఎన్ఆర్‌టీఆర్ ప్రతినిధి వినీల సిద్దినేని సమక్షంలో క్లబ్‌ను ఏర్పాటు చేశారు. క్లబ్ అధ్యక్ష బాధ్యతలను సందీపికను అప్పగిస్తూ పలువురు విద్యార్థులను సభ్యులుగా నియమించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి టీవీ.రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీలత, డైరెక్టర్లు సరోజారెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో ఎంఈవో సమీక్ష

దుద్యాల: మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులతో ఎంఈవో విజయరామారావు సమీక్ష నిర్వహించారు. తరగతి గదిలో అమలు అవుతున్న బోధన తీరు, బోధన అభ్యాసన ప్రక్రియ నిర్వాహణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

మహాప్రదర్శనను జయప్రదం చేయాలి

నవాబుపేట: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే 'లక్ష డప్పులు, వేయి గొంతుకల మహాప్రదర్శన'ను జయప్రదం చేయాలని జాతీయ కళామండలి అధ్యక్షుడు అశోక్, జిల్లా ఎంఎస్‌పీ అధ్యక్షుడు ఆనంద్ పిలుపునిచ్చారు. మండల కేంద్రానికి సోమవారం చేరుకున్న ప్రచార రథయాత్రకు వారు స్వాగతం పలికారు. ఎస్సీ వర్గీకరణ కోరుతూ చేపట్టే మహాప్రదర్శనను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాల నాయకులు రవికుమార్, చంద్రశేఖర్, రాంచంద్రయ్య, పరమానందం, రత్నం, బుచ్చయ్య, జాన్, చంద్రం, బద్రీ, చంద్రయ్య, నర్సింహులు చంద్రయ్య, కిష్టయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

శ్మశానవాటికలో తవ్వకాలు నిలిపివేయాలి

ఘట్‌కేసర్ రూరల్: మాదారం సర్వేనెంబరు 195/2లో ఘట్‌కేసర్ మండల క్రైస్తవుల స్మశానవాటికలో అక్రమ తవ్వకాలు నిలిపివేయాలని సోమవారం మండల పాస్టర్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. 2017లో ప్రభుత్వం తమకు ఈ స్థలాన్ని కేటాయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఫాస్టర్లు సాలమోన్‌రాజు, సుందర్‌రావు, రాజేష్, ఎప్రాయిమ్, మార్టిన్, సునీల్ పాల్గొన్నారు.

గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి

కులకచర: గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు తెలిపారు. మండలంలోని ముజాహిద్‌పూర్ గ్రామలోని పలు కాలనీల్లో సోమవారం పర్యటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చంద్రభూపాల్, పంచాయతీ కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలి

పూడూరు: ఈనెల 25వ తేదీ నుంచి నిర్వహించనున్న సీపీఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రామకృష్ణ పేర్కొన్నారు. చింతలపల్లిలో సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, రాములు, తిరుమలయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కులకచర్ల: కులకచర్లలో పలువురు లబ్ధిదారులకు డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంజిలయ్యగౌడ్, గోపాల్‌నాయక్, వెంకటయ్యగౌడ్, విఠల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.